వేగవంతంగా నాడు-నేడు పనులు

కలెక్టర్ పి.అరుణ్ బాబు

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి- అమరాపురం, రొద్దం

నాడు-నేడు పనులను మరింత వేగవంతం చేసి, జూన్ మొదటి వారం లోపు అన్ని పనులనూ పూర్తి చేయాలని కలెక్టర్ అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన అమరాపురం మండలంలో పెనుగొండ సబ్‌కలెక్టర్ కార్తీక్‌తో కలసి పర్యటించారు. తమ్మేడిపల్లి ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించి, వాటి పురోగతిపై అధికారులతో అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. నాడు-నేడు పనులపై నిర్లక్ష్యం చేయకుండా అనుకున్న సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుమునుపు తహశీల్దార్ కార్యాలయంలో సుస్థిరాభివద్ధి లక్ష్యాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న భూ హక్కు పత్రాల పంపిణీని వెంటనే చేపట్టాలన్నారు. రీసర్వే చేపట్టిన గ్రామాల్లో వచ్చే ఆదివారంలోపు స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు మనబడి నాడు-నేడుకు సంబంధించి మండల స్థాయిలో జరుగుతున్న పనులకు ఎంపిడివోలు బాధ్యులని, పనులు జరుగుతున్న చోటా ప్రతిరోజు ఒక పాఠశాలను తనిఖీ చేయాలన్నారు. మేజర్ అండ్ మైనర్ మరమ్మతులు, మరుగుదొడ్లు, వంట గదిని పూర్తి చేయాలన్నారు. జగనన్న విద్యా కానుక స్టాక్ పాయింట్లను పరిశీలించాలని, స్టాక్ ఎంత వచ్చింది తనిఖీ చేయాలన్నారు. పాఠశాలల పున్ణప్రారంభం రోజే జగనన్న విద్యా కానుక కిట్లను ఇవ్వనున్నట్లు చెప్పారు. గహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కరుణాకర్, ఎంపీడీవో మునస్వామి, గహ నిర్మాణ అధికారి గణేష్, ఎంఇఒ సత్యనారాయణ, పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

అమరాపురం నుంచి కర్ణాటక సరిహద్దుకు రోడ్డు పనులను పరిష్కరించాలని కలెక్టర్‌ను ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ స్వర్ణక్క నరసింహమూర్తి, ఎంపిటిసిలు నారాయణ గౌడ్, హనుమంతరాయ, సింగల్‌విండో అధ్యక్షులు చిక్కన్న, ఎంపీటీసీ హనుమంతరాయ తదితరులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అమరాపురం మీదుగా కర్నాటక సరిహద్దును కలిపే రోడ్డు పనులను పూర్తి చేయించాలని కోరారు.

రొద్దంలో కలెక్టర్ పర్యటన

రొద్దం :కలెక్టర్ అరుణ్ బాబు మండల కేంద్రంలో పలు కార్యాలయాలను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎంపిడిఒ కార్యాలయంలో చెట్ల కింద చెత్తాచెదారం ఎక్కువగా ఉండటంతో శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఎంపిపి రొద్దం పెద్దచెరువు మరువ పూర్తిగా దెబ్బతిన్న విషయాన్ని కలెక్టర్ దష్టికి తీసుకెళ్లారు. మరువను మరమ్మతులు చేపట్టాలని ఆయనకు విన్నవించారు. కస్తూరిబా గురుకుల బాలికల పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులకు జరుగుతున్న ప్రత్యేక తరగతులను కలెక్టర్ పరిశీలించారు. కష్టపడి చదివి సప్లిమెంటరీ పరీక్షలో ఉత్తీర్ణులు కావాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో భోజనశాలను పరిశీలించారు. అక్కడ గదులు చాలా సుందరంగా, ఆహ్లాదకరంగా ఉన్నాయంటూ ఎస్ఒ నాగరత్నమ్మను అభినందించారు. అనంతరం రొద్దం హైస్కూల్‌లో విద్యార్థులకు అందించేందుకు సిద్ధంగా ఉంచిన పాఠ్య పుస్తకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, తహశీల్దార్ అనంతాచారి, కేజీబీవీ ఎస్ఒ నాగరత్నమ్మ, ఎంఇఒ ఆంజనేయులు నాయక్, ఏపీవో జగదీష్, ఎంపీపీ చంద్రశేఖర్, బి.నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

వైసిపిలో అసంతృప్తి జ్వాలలు



- ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి ముందు పంచాయితీ
- వీరుంటే వచ్చే ఎన్నికల్లో మన పరిస్థితి అంతే...
- ఎమ్మెల్యేలపై నేతల అసంతృప్తి
- రాయదుర్గం, తాడిపత్రి, ఉరవకొండపై సమీక్ష

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వైసిపిలో నెలకొన్న అసంతృప్తు జ్వాలలను చల్లార్చేందుకు ఆ పార్టీ అధిష్టానం దృష్టి పెట్టింది. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇటీవల నార్పల పర్యటనకు వచ్చిన సందర్భంలో కొంతమంది నాయకులు ఎమ్మెల్యేల పనితీరుపై ఫిర్యాదులు చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రంగంలోకి దిగారు. నియోజకవర్గాల వారీగా ముఖ్య నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. రోజుకు మూడు నియోజకవర్గాలు సమీక్ష జరుపుతున్నారు. శుక్రవారం నాడు దీన్ని ప్రారంభించారు. అనంతపురం రూరల్ మండలం పరిధిలోని నారాయణపురం గ్రామం పంచాయతీ పరిధిలోని ఒక ప్రయివేటు రిసార్ట్‌లో సమావేశాన్ని నిర్వహించారు. మొదటి రోజున రాయదుర్గం, తాడిపత్రి, ఉరవకొండ మూడు నియోజకవర్గాల నేతలతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశాల్లో ముందుగా రాయదుర్గం నియోజకవర్గం సమావేశం జరిగింది. ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డితోపాటు నియోజకవర్గంలోని మాజీ ఎమ్మెల్యే, ఎపిఐఐసి ఛైర్మన్ మెట్టుగోవిందరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ శిల్ప, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఉపేంద్రారెడ్డి, మాజీ ఎంపిపి రాజగోపాల్‌రెడ్డి, వైసిపి నాయకులు రాజేంద్రనాథరెడ్డి, తిమ్మప్ప, ఉష, జయరాంరెడ్డి, కేశవరెడ్డి తదితర ముఖ్య నేతలందరినీ పిలిచారు. నేతలతో విడివిడిగా మాట్లాడారు. ఇందులో ఎమ్మెల్యే పనితీరుపై కొంత మంది నేతలు తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తం చేసినట్టు సమాచారం. పార్టీ ఆరంభం నుంచి పనిచేస్తున్న తమకు తగిన ప్రాధాన్యత కల్పించడం లేదన్న అసంతృప్తిని వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. ఏదైనా ప్రశ్నిస్తే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తానని బెదిరిస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. తీరు మారకపోతే వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలువడం కష్టమేనని తేల్చిచెప్పినట్టు తెలుస్తోంది. ఇప్పటికే నియోజకవర్గంలో గెలుపోటములపై పందేలు సైతం కాస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తాడిపత్రి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, నాయకులు విఆర్.రామిరెడ్డి, పేరం నాగిరెడ్డి, పేరం స్వర్ణలత, రమేష్‌రెడ్డి, జగదీశ్వరరెడ్డి, కాకర్ల రంగనాథ్, ఫయాజ్ బాషా తదితరులు సమీక్షకు హాజరైన వారిలోనున్నారు. ఈ నియోజకవర్గం రివ్యూలోనూ ఇదే తరహాలో గ్రూపుల వారీగా ఆరోపణలు, ప్రత్యారోపణలు జరిగాయి. తమకు తగిన ప్రాధానత్య లభించడం లేదని, అందరినీ సమన్వయం చేసుకోనిపోవడం లేదని మంత్రికి విన్నవించారు. చివరగా ఉరవకొండ నియోజకవర్గం సమీక్ష జరిగింది. దీనికి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జడ్పిటిసి, ఎంపిపిలు పాల్గొన్నారు. గ్రూపుల వారీగా సమీక్ష జరిగే ప్రాంతంలో బలప్రదర్శనలాగా జనం చేరుకున్నారు. సుమారు వెయ్యి మంది వరకు మూడు గ్రూపులుగా నేతలు తరలివచ్చారు. ఈ సమీక్షలోనూ ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకున్నారు. ఈ సమీక్షల్లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అందరి నేతలకు సమన్వయంతో నడుచుకోవాలని సూచించినట్టు సమాచారం. ఈ పార్టీ వైఎస్.జగన్మోహన్‌రెడ్డిదని ఆయన్ను మరోమారు ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరముందని చెప్పినట్టు తెలుస్తోంది. తేడాలొస్తే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎవరినీ ఉపేక్షించరని హెచ్చరినట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యేలు కూడా అందరు నేతలతో సమన్వయం చేసుకుని వెళ్లాలని హితవు చెప్పినట్టు సమాచారం. కింది స్థాయి నేతలతో గ్యాప్ లేకుండా చూసుకోవాలని సూచించారు.

సహకార సంఘాల ప్రయివేటీకరణకు కుట్ర

రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

సదస్సులో మాట్లాడుతున్న రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

సహకార సంఘాల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులు, సహకార సంఘాల ఉద్యోగులతో కలిసి ఉద్యమం చేపడుతామని రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. సహకార సంఘాల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ శుక్రవారం పుట్టపర్తిలో పిఎస్‌సిఎస్ ప్రధాన కార్యదర్శి జె.హరికష్ణ అధ్యక్షతన రైతులు, కౌలు రైతులు, సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2022 సెప్టెంబర్‌లో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ప్రయివేటీకరణకు శ్రీకారం చుట్టిందని, దానికి వ్యతిరేకంగా సదస్సు నిర్వహించామన్నారు. కేంద్ర సహకార సంఘాల్లో 50% వాటాను ప్రయివేటీకరణకు కేటాయించాలన్న దాన్ని రాష్ట్ర ప్రభుత్వం కౌన్సిల్‌లో ఆమోదించిందని, తద్వారా రైతులకు రుణ సదుపాయంతో పాటు గతంలో లభించే సౌకర్యాలు దూరమవుతాయన్నారు. దీనికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని 52 సొసైటీల్లో రైతులు, సహకార సంఘాల ఉద్యోగులతో కలిపి ఉద్యమం చేపడుతున్నామని తెలిపారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.ఇంతియాజ్ మాట్లాడుతూ రైతులు, కార్మికుల పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. సదస్సులో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంగాలపల్లి పెద్దన్న, బడా సుబ్బిరెడ్డి, సిఐటియు ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్, పిఎస్‌సిఎస్ అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి జె.హరికష్ణ, పిఎసిఎస్ రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరప్ప, తదితరులు పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం

నేలకొరిగిన పంటలు, విద్యుత్ స్తంభాలు - రూ.లక్షల్లో ఆస్తి నష్టం

పుట్టపర్తి మండలం వెంకటగారిపల్లిలో నేలకొరిగిన అరటిపంట

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

శ్రీ సత్యసాయి జిల్లాలోని పలు మండలాల్లో గురువారం ఉదయం, రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. పుట్టపర్తి, కొత్తచెరువు, ధర్మవరం, బత్తలపల్లి తదితర ప్రాంతాల్లో ఈదురుగాలులు బలంగా వీచాయి. దీని దెబ్బకు పంటలు, విద్యుత్ స్తంభాలు నేలవాలాయి. పుట్టపర్తి మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం రాత్రి గాలీవాన దెబ్బకు కరెంటు స్తంభాలు, భారీ వక్షాలు నేలకొరిగాయి. మండల పరిధిలోని పైపల్లి, బత్తలపల్లి, వెంకటగారిపల్లి, రాచువారి పల్లి, గ్రామాల్లో పంటలు, విద్యుత్ స్తంభాలు నేలవాలాయి. బత్తలపల్లి గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పెద్దచెట్లు నేలకొరిగాయి. పైపల్లి బీసీ కాలనీ సమీపంలో రెండు విద్యుత్ స్తంభాలు విరిగి కిందపడ్డాయి. వెంకటగారిపల్లి సమీపంలో నాలుగు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. రాచువారిపల్లి గ్రామంలో నంబూరి రంగప్పకు చెందిన రెండు ఎకరాల అరటి తోట పూర్తిగా ధ్వంసం అయింది. దాదాపు రూ.ఐదు లక్షల నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు. కొట్లపల్లి, జగరాజుపల్లి, వెంకటగారిపల్లి గ్రామంలో వందల ఎకరాల్లో వరి పొలాలు నేలకొరిగాయి. పెడపల్లి పెట్రోల్ బంకు సమీపంలో ఒక హోటల్ పైకప్పు గాలికి ఎగిరిపోయింది. మండలంలో పలుచోట్ల చెట్ల కొమ్మలు పడి విద్యుత్ వైర్లు తెగిపోయాయి. పైపల్లి, బత్తలపల్లి, పెడపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ అధికారులు పునరుద్ధరణ పనులు చేపట్టారు.

బత్తలపల్లి : మండలంలోని పలుగ్రామాల్లో గురువారం సాయంత్రం గాలీవాన బీభత్సం సష్టించింది. రైతులు సాగుచేసిన పలు పంటలు నేలకొరిగాయి. షెడ్లు ఎగిరిపోయాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. దాదాపు రూ.20లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లి ఉంటుందని అధికారులు అంచాన వేశారు. అప్రాచెరువు రెవెన్యూ గ్రామ పరిధిలోని తంబాపురంలో రైతు సానే నాగేష్ రెడ్డి పొలం వద్ద నిర్మించుకున్న రేకుల షెడ్డు పూర్తిగా ఎగిరిపోయింది. రూ. 2లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపాడు. ఇదే గ్రామంలో రైతు సానే భాస్కర్‌రెడ్డి 4.60 ఎకరాలలో 4వేల బొప్పాయి, మొక్కలు సాగుచేయగా, మూడు వేల మొక్కలు వేర్లతో సహా పైకి వచ్చి నేలవాలాయి. రూ. 3లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు. మరో రైతు రమణారెడ్డి తన పొలంలో 15 నేరేడు చెట్లు ఉండగా అవి నేలకొరిగాయి. నేరేడు కాయలతో ఉన్న చెట్లు నేలకొరగడంతో రూ.2లక్షలకు పైగా నష్టం వాటిల్లిందన్నారు. ఈశ్వర్‌రెడ్డి పొలంకు ఏర్పాటు చేసిన విద్యుత్ లైనుకు సంబంధించి 5 కరెంటు స్థంబాలు నేలనేలకొరిగాయి. గాలీ, వానకు పలు చోట్ల పంటలు దెబ్బతినగా, విద్యుత్ లైన్లు తెగపడడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. శుక్రవారం విద్యుత్ శాఖ సిబ్బంది మరమ్మత్తులు చేపట్టి విద్యుత్‌ను పునరుద్ధరించారు. మండలంలోని అప్రాచెరువు రెవెన్యూ గ్రామ పరిధిలో గాలీవానతో దెబ్బతిన్న పంటలను వైసిపి మండల కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, తంబాపురం సర్పంచి సానే జయచంద్రారెడ్డిలు రైతులతో కలసి పరిశీలించారు. దెబ్బతిన్న పంటల వివరాలను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి దష్టికి తీసుకెళ్లి, రైతులకు ప్రభుత్వం నుంచి నష్టం పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అప్రాచెరువు పంచాయతీలో నేలకూలిన ఇల్లు

పుట్టపర్తి మండలం పైపల్లిలో పడిపోయిన విద్యుత్ స్తంభం

అర్జీలకు త్వరితగతిన పరిష్కారం చూపుదాం : కలెక్టర్

అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలతో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జగనన్నకు చెబుదాం కార్యక్రమం కింద వచ్చిన అర్జీలకు త్వరగతిన పరిష్కారం చూపాలని కలెక్టర్ అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి టెలీకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులతో మాట్లాడారు. అధికారులందరూ బాధ్యతగా పనిచేసి రీ ఓపెన్ కేసులు పూర్తిగా పరిష్కరించి జీరో శాతానికి తీసుకురావాలన్నారు. స్పందన, రీ ఓపెన్ పిటీషన్లు, గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్నకు చెబుదాం, కార్యక్రమాల కింద వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. రీ ఓపెన్ పిటీషన్లు 28 ఉన్నాయని, రీ ఓపెన్ అర్జీలు రాకుండా పరిష్కరించాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం కింద వ్యవసాయ శాఖకు సంబంధించి 7, పశుసంవర్ధక శాఖ నుంచి 4, విద్యుత్ శాఖకు చెందిన 4, గహ నిర్మాణ శాఖకు చెందిన 15 సివిల్ సప్లై నుంచి ఒకటి పంచాయతీ రాజ్ 10, రెవిన్యూ 10, పిటిషన్లు వచ్చాయని తెలిపారు. వీటిని ఆయా శాఖల అధికారులు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, ఆర్డీవోలు భాగ్యరేఖ, రాఘవేంద్ర, తిప్పేనాయక్ గహ నిర్మాణ శాఖ పీడీ చంద్రమౌళిరెడ్డి, విద్యుత్ శాఖ ఎస్‌సి మోసెస్, పంచాయతీరాజ్ ఎస్ఇ గోపాల్ రెడ్డి, డిపిఒ విజయ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి సుబ్బారావు పాల్గొన్నారు.

కప్పలబండ అంగన్వాడీ కేంద్రం తనిఖీ

పుట్టపర్తి రూరల్ : చిన్నారులకు నాణ్యత కలిగిన భోజనం అందించాలని కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. శుక్రవారం మండలంలోని కప్పలబండ అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులకు నాణ్యత కలిగిన ఆహారం అందించడం అత్యంత ముఖ్యమన్నారు. ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నవీన్ కుమార్, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించండి

ఎమ్మెల్యే శంకర నారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

ప్రజాశక్తి-గోరంట్ల

'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో ప్రజలు అనేక సమస్యలపై అర్జీలు ఇచ్చారని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే శంకర నారాయణ అధికారులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ ప్రమీల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న కాలనీలో గహ నిర్మాణాలు వేగవంతంగా జరిగేలా హౌసింగ్ అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలన్నారు. మండలానికి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, అగ్నిమాపక కేంద్రం, ఎక్సైజ్ స్టేషన్ మంజూరు చేయించాలని, పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని జడ్పిటిసి జయరాం నాయక్ ఎమ్మెల్యేను కోరారు. మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన విత్తన వేరుశనగ కోసం ప్రభుత్వానికి నివేదిక పంపమన్నారు. తహశీల్దార్ రంగనాయకులు మాట్లాడుతూ మండలంలో 3 జాతీయ రహదారులు మంజూరయ్యాయని, సిక్స్ లైన్ రహదారికి నగదు జమ చేయడానికి ప్రభుత్వం రైతుల నుంచి అకౌంట్లు తీసుకుందన్నారు. హిందూపురం-కదిరి రోడ్డు విస్తరణకు రైతులతో గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. భూ సర్వే పనులు చేయడానికి రెవెన్యూ సిబ్బంది గ్రామసభలు నిర్వహిస్తారని వారికి రైతులు సహకరించాలని కోరారు. సమావేశంలో ఎంపిడిఓ రఘునాథ్ గుప్తా, మండల అగ్రి ఛైర్మన్ రామకష్ణారెడ్డి, వైస్ ఎంపిపి నాగభూషణ్ రెడ్డి, అధికారులు, సర్పంచిలు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు

డీఎస్పీకి టిడిపి నాయకుల సన్మానం

డీఎస్పీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

పట్టణ డీఎస్పీ వాసుదేవన్‌ను శుక్రవారం టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మాజీ జెడ్‌పిటిసి చెన్నకేశవులు ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అమ్మినేని కేశవ నాయుడు, ప్రకాష్ నాయుడు, బేకరీ నాయుడు, అంజి, సుధాకర్, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పౌష్టికాహారంతోనే చిన్న పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా వైద్యాధికారి ఎస్వీ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముచ్చురామి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. చిన్న పిల్లలకు ఇచ్చే ఐరన్ మాత్రలు. పౌష్టికాహారం సక్రమంగా ఇస్తున్నారా? లేదా అని ఆరా తీశారు. అనంతరం ఆయన గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే కార్యక్రమం ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ ఓ సెల్వి సాల్మన్, మెడికల్ ఆఫీసర్ దిలీప్కుమార్, ఏఎంఓ లక్ష్మినాయక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జయరాం నాయక్, ఆరోగ్య విస్తరణాధికారి శివయ్య, సూపర్వైజర్లు వెంకట్రామయుడు, కామేశ్వరి, ఎఎన్ఎంలు వరలక్ష్మి, సిబ్బంది నందిని. ఆంజినేయులు, సత్యనారాయణ, అంగన్వాడీ కార్యకర్త నవనీత పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి-మడకశిర రూరల్

పాముకాటుతో మృతి చెందిన కుటుంబానికి అండగా టిడిపి ఉంటుందని మాజీ ఎమ్మెల్యే ఈరన్న భరోసా ఇచ్చారు. ఆయన శుక్రవారం మడకశిర మండలంలోని ముద్దరెడ్డిపాలెం గ్రామం వెళ్లి పాముకాటుతో మృతిచెందిన యువ నేత గుణశేఖర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే అతడి కుటుంబాన్ని పరిమర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపిపి అరుణ, ఆదినారాయణ, మున్సిపల్ మాజీ ఛైర్మన్ ప్రకాష్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సచివాలయం తనిఖీ

పరిగి: పరిగిలోని రెండవ సచివాలయాన్ని శుక్రవారం ఎంపీడీవో సరస్వతి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్, స్పందన అర్జీల రిజిస్టర్, రికార్డులను పరిశీలిచారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హుడికి అందేలా పని చేయాలని సూచించారు. గ్రీవెన్స్ అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

డ్రిప్పు వినియోగంపై అవగాహన

డ్రిప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎపిఎంఐపి అధికారులు

ప్రజాశక్తి-కదిరి టౌన్

రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో డ్రిప్పు పరికరాలు అందజేస్తున్నట్లు ఏపీఎంఐపి సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు కదిరి రూరల్ మండలం పట్నం పంచాయతీ ఏటిగడ్డ తండాలో డ్రిప్ ఉపయోగించుటపై రైత్తులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఐదెకరాల లోపు పొలం ఉన్న రైతులకు 90% రాయితీతో ప్రభుత్వం బిందు సేద్యం పరికరాల అందజేస్తుందన్నారు. అలాగే ఐదకరాలు పైబడిన రైతులకు 70% రాయితీతో అందజేస్తారన్నారు. డ్రిప్పు వినియోగంపై క్లీనింగ్ అవగాహన పెంచుకోవాలని ఏపీఎంఐపీ ఎంఐఎఓ వై. చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రైతులకు అందజేసిన డ్రిప్పు పరికరాలను పరిశీలించారు. కార్యక్రమంలో మహీంద్రా ఈపిసి కంపెనీ ప్రతినిధులు చలపతి నాయక్, ప్రతాప్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రమేష్ నాయక్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నిమ్మల

బాధితకుటుంబానికి ఆర్థికసాయం

గోరంట్ల రూరల్: మండల పరిధిలోని గడ్డంతండా గ్రామంలో రమేష్ నాయక్ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గాలివానకు ధాటికి ఇంటి పైన ఉన్న సిమెంట్ ఇటుకలు పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలియడంతో శుక్రవారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప ఆ గ్రామం వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే అతడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సాయం అందించారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు:కదిరి
I.A.97/2019 I.A.20/2018 O.S.85/2011
Between:
బసినేని లక్ష్మమ్మ (died by LRs) మరియు ఇతరులు.
...పిటీషనర్స్/వాదులు
మరియు
చిల్లా నారాయణమ్మ (died by LRs) మరియు ఇతరులు.
...రెస్పాండెంట్స్/ప్రతివాదులు
To,
R8:లక్ష్మిపతి తంగిడిగొంటి S/o పెద్ద వీరప్ప, డోర్‌నెం.3-105, ఎన్.యనుములవారిపల్లి, H/o రెడ్డిపల్లి, నల్లమాడ మండలం.
R9:తంగిడిగొంటి భాస్కర S/o పెద్ద వీరప్ప, డోర్‌నెం.3-351, ఎన్.యనుములవారిపల్లి, H/o రెడ్డిపల్లి, నల్లమాడ మండలం.
8 మరియు 9వ రెస్పాండెంట్స్‌లకు నోటీసు
పై అర్జీలో పై కోర్టువారు మీ హాజరు నిమిత్తమై 16-06-2023 వ తేదికి వాయిదా వేసినారు. కావున మీరు 16-06-2023 వ తేదిన ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరుకావలయును. అట్లు హాజరుకాని పక్షములో పై అర్జీని మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టువారి ఆదేశాల మేరకు)
స్థలం:కదిరి
వాయిదా తేది:16-06-2023.
ఎ.చంద్రశేఖర్‌రెడ్డి, బి.ఎ., బి.ఎల్.
పిటీషనర్స్ తరపు వకీలు, కదిరి.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు:కదిరి
I.A.99/2019 in O.S.85/2011
Between:
బసినేని లక్ష్మమ్మ (died by LRs) మరియు ఇతరులు.
...పిటీషనర్స్/వాదులు
మరియు
చిల్లా నారాయణమ్మ (died by LRs) మరియు ఇతరులు.
...రెస్పాండెంట్స్/ప్రతివాదులు
To,
R8:లక్ష్మిపతి తంగిడిగొంటి S/o పెద్ద వీరప్ప, డోర్‌నెం.3-105, ఎన్.యనుములవారిపల్లి, H/o రెడ్డిపల్లి, నల్లమాడ మండలం.
R9:తంగిడిగొంటి భాస్కర S/o పెద్ద వీరప్ప, డోర్‌నెం.3-351, ఎన్.యనుములవారిపల్లి, H/o రెడ్డిపల్లి, నల్లమాడ మండలం.
8 మరియు 9వ రెస్పాండెంట్స్‌లకు నోటీసు
పై అర్జీలో పై కోర్టువారు మీ హాజరు నిమిత్తమై 16-06-2023 వ తేదికి వాయిదా వేసినారు. కావున మీరు 16-06-2023 వ తేదిన ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరుకావలయును. అట్లు హాజరుకాని పక్షములో పై అర్జీని మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టువారి ఆదేశాల మేరకు)
స్థలం:కదిరి
వాయిదా తేది:16-06-2023.
ఎ.చంద్రశేఖర్‌రెడ్డి, బి.ఎ., బి.ఎల్.
పిటీషనర్స్ తరపు వకీలు, కదిరి.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు:కదిరి
I.A.100/2019 I.A.19/2018 O.S.85/2011
Between:
బసినేని లక్ష్మమ్మ (died by LRs) మరియు ఇతరులు.
...పిటీషనర్స్/వాదులు
మరియు
చిల్లా నారాయణమ్మ (died by LRs) మరియు ఇతరులు.
...రెస్పాండెంట్స్/ప్రతివాదులు
To,
R8:లక్ష్మిపతి తంగిడిగొంటి S/o పెద్ద వీరప్ప, డోర్‌నెం.3-105, ఎన్.యనుములవారిపల్లి, H/o రెడ్డిపల్లి, నల్లమాడ మండలం.
R9:తంగిడిగొంటి భాస్కర S/o పెద్ద వీరప్ప, డోర్‌నెం.3-351, ఎన్.యనుములవారిపల్లి, H/o రెడ్డిపల్లి, నల్లమాడ మండలం.
8 మరియు 9వ రెస్పాండెంట్స్‌లకు నోటీసు
పై అర్జీలో పై కోర్టువారు మీ హాజరు నిమిత్తమై 16-06-2023 వ తేదికి వాయిదా వేసినారు. కావున మీరు 16-06-2023 వ తేదిన ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరుకావలయును. అట్లు హాజరుకాని పక్షములో పై అర్జీని మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టువారి ఆదేశాల మేరకు)
స్థలం:కదిరి
వాయిదా తేది:16-06-2023.
ఎ.చంద్రశేఖర్‌రెడ్డి, బి.ఎ., బి.ఎల్.
పిటీషనర్స్ తరపు వకీలు, కదిరి.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు:కదిరి
I.A.101/2019 in O.S.85/2011
Between:
బసినేని లక్ష్మమ్మ (died by LRs) మరియు ఇతరులు.
...పిటీషనర్స్/వాదులు
మరియు
చిల్లా నారాయణమ్మ (died by LRs) మరియు ఇతరులు.
...రెస్పాండెంట్స్/ప్రతివాదులు
To,
R8:లక్ష్మిపతి తంగిడిగొంటి S/o పెద్ద వీరప్ప, డోర్‌నెం.3-105, ఎన్.యనుములవారిపల్లి, H/o రెడ్డిపల్లి, నల్లమాడ మండలం.
R9:తంగిడిగొంటి భాస్కర S/o పెద్ద వీరప్ప, డోర్‌నెం.3-351, ఎన్.యనుములవారిపల్లి, H/o రెడ్డిపల్లి, నల్లమాడ మండలం.
8 మరియు 9వ రెస్పాండెంట్స్‌లకు నోటీసు
పై అర్జీలో పై కోర్టువారు మీ హాజరు నిమిత్తమై 16-06-2023 వ తేదికి వాయిదా వేసినారు. కావున మీరు 16-06-2023 వ తేదిన ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరుకావలయును. అట్లు హాజరుకాని పక్షములో పై అర్జీని మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టువారి ఆదేశాల మేరకు)
స్థలం:కదిరి
వాయిదా తేది:16-06-2023.
ఎ.చంద్రశేఖర్‌రెడ్డి, బి.ఎ., బి.ఎల్.
పిటీషనర్స్ తరపు వకీలు, కదిరి.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు:కదిరి
I.A.102/2019 I.A.18/2018 O.S.85/2011
Between:
బసినేని లక్ష్మమ్మ (died by LRs) మరియు ఇతరులు.
...పిటీషనర్స్/వాదులు
మరియు
చిల్లా నారాయణమ్మ (died by LRs) మరియు ఇతరులు.
...రెస్పాండెంట్స్/ప్రతివాదులు
To,
R8:లక్ష్మిపతి తంగిడిగొంటి S/o పెద్ద వీరప్ప, డోర్‌నెం.3-105, ఎన్.యనుములవారిపల్లి, H/o రెడ్డిపల్లి, నల్లమాడ మండలం.
R9:తంగిడిగొంటి భాస్కర S/o పెద్ద వీరప్ప, డోర్‌నెం.3-351, ఎన్.యనుములవారిపల్లి, H/o రెడ్డిపల్లి, నల్లమాడ మండలం.
8 మరియు 9వ రెస్పాండెంట్స్‌లకు నోటీసు
పై అర్జీలో పై కోర్టువారు మీ హాజరు నిమిత్తమై 16-06-2023 వ తేదికి వాయిదా వేసినారు. కావున మీరు 16-06-2023 వ తేదిన ఉదయం 10.30 గం॥లకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరుకావలయును. అట్లు హాజరుకాని పక్షములో పై అర్జీని మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టువారి ఆదేశాల మేరకు)
స్థలం:కదిరి
వాయిదా తేది:16-06-2023.
ఎ.చంద్రశేఖర్‌రెడ్డి, బి.ఎ., బి.ఎల్.
పిటీషనర్స్ తరపు వకీలు, కదిరి.

'ఉపాధి' నిర్వీర్యానికి కేంద్రం కుట్ర

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులను రోజు రోజుకూ నిర్వీర్యం చేస్తుందని, తద్వారా రైతులు, రైతు కూలీలు పనులు లేక వలస బాట పట్టే ప్రమాదం ఉందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న పేర్కొన్నారు. పుట్టపర్తి మండల పరిధిలోని వీరజిన్నేపల్లి వెంగళమ్మ చెరువు, గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను శుక్రవారం ఆయన పరిశీలించి కూలీలు సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు అందాల్సిన వేసవి అలవెన్స్, మజ్జిగ, గడ్డపార ఛార్జీలతో పాటు అనేక సబ్సిడీల తొలగింపునకు కేంద్రం పూనుకుందన్నారు. ఉపాధి హామీ పథకం సంరక్షణ, బకాయి బిల్లులు, ఏడాదికి 200 రోజుల పని దినాలు, రోజు కూలి రూ. 600, పాత పద్ధతిలోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని కోరుతూ ఈ నెల 22న కలెక్టరేట్ వద్ద ధర్నాకు పిలుపునిచ్చామని, కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సౌకర్యాల కల్పనలో కేంద్రం విఫలం

బుక్కపట్నం: ఉపాధి హామీ కూలీలకు సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈఎస్ వెంకటేశులు తెలిపారు. బుక్కపట్నం సమీపంలోని అటవీ ప్రాంతంలో కూలీలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశం 5 కి.మీకు పైగా దూరం ఉన్నా కూలీలకు రవాణా సౌకర్యం, నీరు, నీడ వసతులు కల్పించలేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కార్పొరేట్ సంస్థలకు సబ్సిడీలు ఇస్తూ పేదల మీద పెనుభారం మోపుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 22న కలెక్టరేట్ వద్ద చేపట్టనున్న మహాధర్నాలో ఉపాధి హామీ కూలీలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బ్యాళ్ల అంజి, కూలీలు రామాంజనమ్మ, మునెమ్మ, రాధమ్మ, అనిత, తదితరులు పాల్గొన్నారు.

22న కలెక్టరేట్ వద్ద ధర్నా

చిలమత్తూరు:ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 22వ తేదీన శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ నల్లరాళ్లపల్లి వద్ద వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ కరపత్రాలు పంపిణీ చేశారు. అలగే సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాది హామీలకి పెండింగ్ ఉన్న బిల్లులు వెంటనే వెల్లించాలని అలాగే 200 రోజులు కూలి కల్పించాలని కొత్త విదానాని రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలని ప్రదాన డిమాండ్ లతో ఈ నెల 22 వ తేదిన పుట్టపర్తిలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకి ఉపాది కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని డిమాండ్ చేశారు.

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న

కోరం లేక మండల సమావేశం వాయిదా

ప్రజాశక్తి-చిలమత్తూరు

కోరం లేక శుక్రవారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. శనివారం సర్వసభ్య సమావేశం జరుగుతుందని తప్పకుండా అన్ని శాఖల అదికారులు, ఎంపిటిసి సభ్యులు, ప్రజాప్రతినిధులు హాజరవ్వాలని మండల ప్రత్యేకాధికారి యోగానంద్, మండల అభివద్ధి అధికారి రామ్‌కుమార్ తెలిపారు. వివరాలు.. మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం జరగాల్సి ఉండగా మొత్తం సభ్యులు 15 మందికి గాకూ ఐదుగురు హాజరు కావా ల్సి ఉంది. అయితే ఎంపిపి, మరో ముగ్గురు (మొత్తం నలుగురు) సభ్యులు మాత్రమే హాజరు కావడంతో కోరం లేక శనివారానికి వాయిదా వేశారు. పది మంది ఎంపిటిసిలతో పాటు పది మంది సర్పంచిలు, ముగ్గురు సింగిల్‌విండో అధ్యక్షులు హాజరు కాకపోవడం కొసమెరుపు. ఎంపిపిపై అసంతప్తితోనే మెజారిటీ ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు సమావేశానికి గైర్హాజరైన ట్లు చర్చ సాగుతోంది. ఎంపిపి ఎన్నిక సమయంలో క్యాంపు రాజకీయాలు జరిగిన విషయం తెలిసిందే. అప్పటి నిర్ణయాన్ని అమలు చేయాలని ఓ వర్గం డిమాండ్ చేస్తూ నిరసనగా శుక్రవారం సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైనట్లు తెలుస్తోంది. హాజరు కాని వారికి నోటీసులు పంపనున్నట్లు సమాచారం.

సభ్యుల గైర్హాజరుతో ఖాళీగా ఉన్న కుర్చీలు

నాడు-నేడు పనుల పరిశీలన

కనగానపల్లి: మామిళ్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చేపట్టిన నాడు-నేడు పనులను శుక్రవారం జాయింట్ కలెక్టర్ చేతన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన నాడు-నేడు పనులను నాణ్యతగా చేపట్టాలన్నారు. బడులు ప్రారంభమయ్యేలోపు ప్రతి పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఆయన వెంట డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి అరుణమ్మ, ఎంపిడిఓ లక్ష్మీనారాయణ, విఆర్వో చెన్న కేశవులు ఉన్నారు.

నాడు-నేడు పనులను తనిఖీ చేస్తున్న జాయింట్ కలెక్టర్ చేతన్

రైతులకు అందుబాటులో ఉండాలి

లేపాక్షి: రైతు భరోసా కేంద్రంలో సిబ్బంది నిత్యం రైతులకు అందుబాటులో ఉండాలని హిందూపురం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అల్తాఫ్ అలీఖాన్ ఆదేశించారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో శుక్రవారం మండల వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం ఈకేవైసి, విత్తన వేరుశనగ, ఎరువుల వివరాలను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. రైతులకు అందుబాటులో లేకుండా స్థానికంగా అందుబాటులో లేని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో మండల వ్యవసాయ అధికారి శ్రీలత, పశు వైద్య అధికారి కిషోర్, సిరికల్చర్ అధికారి శంకర్‌నాయక్, ఏఈఓ పుష్పలత, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

ముందస్తు అడ్మిషన్లను ఆపాలి:ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-మడకశిర రూరల్

ప్రయివేట్ విద్యాసంస్థల ముందస్తు అడ్మిషన్లను ఆపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఈరేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మడకశిర పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఎంఈఓ భాస్కర్‌కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈరేష్ మాట్లాడుతూ ప్రయివేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ముందస్తు అడ్మిషన్లు, ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ముందస్తు అడ్మిషన్లు, ప్రచారం చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో తప్పిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ప్రయివేట్ కోచింగ్ సెంటర్లు నడుపుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్, బ్రహ్మ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

సిఎం జగన్ చిత్రపటం దహనం

ప్రజాశక్తి-కొత్తచెరువు

వాల్మీకులను ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని టిడిపి జిల్లా వాల్మీకి సాధికార కమిటీ కన్వీనర్ రామాంజనేయులు తెలిపారు. స్థానిక వాల్మీకి విగ్రహం వద్ద సిఎం జగన్ చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో వాల్మీకుల ఫెడరేషన్ ఏర్పాటు చేసి రూ. 120 కోట్లు కేటాయించగా ఈ ప్రభుత్వంలో ఎలాంటి నిధులు ఇవ్వలేదన్నారు. టిడిపి హయాంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి అప్పటి సిఎం చంద్రబాబు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారన్నారు. ఈ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురాకుండా తిరిగి తీర్మానం చేసి వాల్మీకులను మభ్యపెడుతుందన్నారు. కావున రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా వాల్మీకి సంఘం ఉపాధ్యక్షుడు బండ్లపల్లి రాజు, సుబ్బరాయుడు, బుగ్గన, డ్రైవర్ కేశప్ప, నారాయణ స్వామి, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

నేడు జాతీయ లోక్‌అదాలత్

కదిరి టౌన్: రాష్ట్ర, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవ అధికార సంస్థ ఛైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.జయలక్ష్మి తెలిపారు. కావున పిటిషనర్లు, ప్రతివాదులు 10 గంటలకు హాజరు కావాలని సూచించారు.

40 శాతం రాయితీతో విత్తన వేరుశనగ

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ఖరీఫ్‌లో వేరుశనగ పంటను సాగు చేసుకునే రైతులకు త్వరలో 40 శాతం రాయితీతో విత్తన వేరుశనగ కాయలను పంపిణీ చేయనున్నట్లు జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఎ.రమణారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని గొట్లూరులోని ఆర్బీకే కేంద్రంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు త్వరలో ప్రభుత్వం సబ్సిడీ ధరలతో రైతులకు విత్తన వేరుశనగ కాయలను పంపిణీ చేయడానికి చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా ఖరీఫ్ లో పంటలను సాగు చేసుకున్న రైతులు తప్పని సరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. ఈ క్రాప్ చేసుకున్న రైతులకు ప్రభుత్వం నుంచి అందే రాయితీలు అందుతాయన్నారు. ఈ సందర్భంగా ఎరువులు, విత్తనాలు, రైతులకు ఇచ్చే వ్యవసాయ సలహాలు. తదితర వాటి గురించి ఆయన అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో, జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారిణి పద్మావతి. జిల్లా ఉప వ్యవసాయ సంచాలకులు విద్యవతి. మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ మాలగుండ్లపల్లి కేశవరెడ్డి, సర్పంచ్ పిట్టా నరసమ్మ, ఎంపీపీ గిరక రమాదేవి, సహాయ సంచాలకులు జి. క్రిష్ణయ్య. ఏవో చెన్నా వీరస్వామి, వ్యవసాయ, ఉద్యాన, పశువర్ధక శాఖలకు చెందిన అధికారులు, రైతు భరోసా కేంద్రం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు ఇస్తున్న జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రమణారెడ్డి

ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్షుడిగా బాబా ఫకృద్దీన్

కదిరి అర్బన్: ఏపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కదిరి తాలూకా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శుక్రవారం నూతన అధ్యక్షుడు జి.బాబా ఫకృద్దీన్ ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక పెన్షనర్ల భవనంలో ఏర్పాటు చేసిన సమావేశానికి శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి బాబాఫకృద్దీన్, ఉపాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి మల్లికార్జున ముఖ్యఅతిథులుగా హాజరైనట్లు తెలిపారు. ఎన్నికల అధికారులుగా బాబా ఫకృద్దీన్, వేమారెడ్డి వ్యవహరించారు. గౌరవాధ్యక్షుడిగా ఆత్మారెడ్డి, కార్యదర్శిగా నాగమణి, అసోసి యేషన్ ప్రెసిడెంట్‌గా రామాంజనేయులు, ఆర్గనైజర్ సెక్రటరీగా హరిప్రసాద్, ఉపాధ్యక్షులుగా వలసలాదేవి, రామచంద్రారెడ్డి, దేవలనాయక్, రామానుజులు, రఫీ మున్నీసా, ఉపేందర్ రెడ్డి, బాబావలి, హేమలత, గోపి నాయక్, చిన్నయశెట్టిలను ఎన్నుకున్నట్లు తెలిపారు.

బాబాఫకృద్దీన్

నాగమణి

రైతులకు సబ్సిడీ ట్రాక్టర్లు పంపిణీ

పరిగి: ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై అందిస్తున్న ట్రాక్టర్లను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి విజయభారతి, ఎడిసిసి బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ రమ్య సూచించారు. వైఎస్ఆర్ యంత్ర సేవా పథకంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని శ్రీరంగరాజుపల్లి రైతు భరోసా కేంద్రంలో ట్రాక్టర్ పనిముట్లు, రొటొవేటర్, సబ్సిడీపై ట్రాక్టర్‌ను అందజేశారు. ముందుగా వారు రైతు భరోసా కేంద్రంలోని వ్యవసాయ పనిముట్లను పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి మల్లక్క, ఉప సర్పంచి మురళీ, వ్యవసాయ విస్తరణ అధికారి లలిత, రైతు భరోసా కేంద్రం సహాయకులు రాధ, నాయకులు, ఆయా గ్రూపు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

ధర్మవరం టౌన్: పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో శుక్రవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆస్పత్రి సూపరింటెండెంట్ పద్మలత నర్సుల సేవలను కొనియాడారు. కొవిడ్ సమయంలో ప్రాణాలను లెక్కచేయకుండా సేవలు అందించారన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు నజీర్, మధుసూదన్, ఇందురేఖ, మాధవి, ఏఓ ఉదయకుమార్, ఎస్ఓ సంపత్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ నాగార్జున, వెంకటరమణ, హెడ్ నర్సులు పూర్ణచంద్ర, మేరీ, సరళ, నిర్మల, లత, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభం పునరుద్ధరణ

గోరంట్ల : మండల పరిధిలోని పుల్లేరు పంచాయతీ మరిరెడ్డిపల్లి గ్రామంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి గ్రామంలో విద్యుత్ స్తంభం విరిగి కింద పడింది. దీంతో రేకుల షెడ్డు దెబ్బతింది. విషయం తెలుసుకున్న సర్పంచి ప్రభాకర్‌రావు నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయించగా గ్రామానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

19 నుంచి మెగా క్రికెట్ టోర్నీ

రామగిరి: క్రీడాకారులను ప్రోత్సహించడంలో భాగంగా పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుంచి మెగా క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్ ఎల్.శ్రీధర్‌నాయుడు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన జట్లు ఈ నెల 15వ తేదీ లోపు రిజిస్టర్ చేసుకోవాలన్నారు. మండల స్థాయిలో గెలిచిన వారికి రూ. 10వేలు, క్రికెట్ కిట్ అందజేస్తామన్నారు. సూపర్ లీగ్ విజేతకు రూ. లక్ష, రన్నర్స్‌కు రూ. 50 వేలు, మూడో స్థానంలో నిలిచిన జట్టుకు రూ. 25వేలు నగదు అందజేస్తామన్నారు.

రైతులకు విత్తన వేరుశనగ పంపిణీ చేస్తాం

అమరాపురం: స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి ఈరన్న అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ మునిస్వామి జడ్పిటిసి సౌరక్క, వైస్ ఎంపిపి కృష్ణమూర్తి, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో రైతుల కోసం విత్తన వేరుశనగ కాయలను త్వరలో అందుబాటులోకి వస్తాయన్నారు. సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జీవో-1పై హైకోర్టు తీర్పు హర్షణీయం

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం చేసిన జీవో నెంబర్ 1ని హైకోర్టు రద్దు చేయడం పట్ల సిఐటియు, సిపిఐ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం సిఐటియు జిల్లా అధ్యక్షుడు జెడ్‌పి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. ప్రతిపక్షాల, ప్రజా సంఘాల గొంతు నొక్కడానికి ప్రభుత్వం జీవో నెంబర్-1ని తీసుకొచ్చిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు ప్రజాసంఘాల నాయకులు సభలు, సమావేశాలు, ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించకుండా రాష్ట్ర ప్రభుత్వం జీవో తెచ్చిందన్నారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమన్నారు. నిరంకుశంగా, నియంతలా ఇలాంటి జీవోలు తెచ్చిన ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా పనిచేయాలని హితవు పలికారు.

జిఓ-1 కొట్టివేత ప్రజాస్వామ్యశక్తుల విజయం

పెనుకొండ: ప్రాథమిక హక్కులను, రాజ్యాంగ భావ ప్రకటన స్వేచ్ఛను హరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ-1 కొట్టివేత ప్రజాస్వామ్యశక్తుల విజయం అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో శుక్రవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఫ్యాక్షన్ పాలనపై ప్రజాస్వామ్యం గెలిచిందన్నారు. పాదయాత్రలు, ర్యాలీలు, సభలకు ఆటంకం కలిగించడం సరికాదని తెలిపారు. చిన్న ఉద్యమం చేసినా ఈ ప్రభుత్వం సహించడం లేదన్నారు. ప్రభుత్వం, పోలీసులు ఇప్పటికైనా కళ్లు తెరవాలని హితవు పలికారు. ప్రశాంతంగా నిరసన తెలిపే హక్కు ప్రజలు, ప్రతిపక్షాలకు ఉందన్నారు. జివో-1 అడ్డు పెట్టుకొని రాక్షస పరిపాలన చేద్దామనుకున్న సిఎం జగన్‌కు హైకోర్టు తీర్పు చెంప పెట్టు అన్నారు. ఇకనైనా రాజ్యాంగాన్ని, చట్టాలను గౌరవించి పరిపాలన చేయాలని సూచించారు. సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు మాధవ నాయుడు, మండల మాజీ కన్వీనర్ శ్రీరాములు, అడదాకులపల్లి మాజీ సర్పంచి ప్రసాద్, త్రివేంద్రనాయుడు, మావుటూరు గోపాల్, బాబుల్‌రెడ్డి, మారుతి వాసుదేవరెడ్డి, షాలు బాషా, సనావుల్లా, నిసార్, ఫయాజ్, రమేష్, హేమంత్ పాల్గొన్నారు.

పెనుకొండలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సవితమ్మ

నేరాలు ఘోరాలు

విద్యుత్ తీగ తగిలి యువకుడు మృతి

ప్రజాశక్తి-రొళ్ల

మండల పరిధిలోని రత్నగిరి గ్రామంలో శుక్రవారం విద్యుత్ తీగ తగిలి వ్యక్తి మతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. కర్నాటకలోని మధుగిరి తాలూకా వస్కోటెతండా గ్రామానికి చెందిన జగదీష్ నాయక్(21) గురువారం రాత్రి రొళ్ల మండలంలోని రత్నగిరి గ్రామానికి వచ్చాడు. శుక్రవారం ఉదయం జగదీష్, అతడి బంధువు శ్రీనివాస్ నాయక్‌తో కలిసి తమ గ్రామం నుంచి రత్నగిరికి వచ్చారు. విద్యుత్ తీగలు లాగే పని చేసే క్రమంలో జగదీష్ నాయక్ ఈచర్ వాహనం క్యాబిన్ పైకి ఎక్కడంతో 11 కెవి విద్యుత్ తీగ తగలడంతో కింద పడ్డాడు. దీంతో అతడిని 108 వాహనం ద్వారా మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు.

పాముకాటుతో టిడిపి యువనేత..

మడకశిర రూరల్: మడకశిర మండల పరిధిలోని ముదిరెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం తెల్లవారుజాము న పాముకాటుకు గురై టిడిపి యువ నేత గుణశేఖర్ మృతి చెందాడు. వివరాలు.. గుణశేఖర్ తన ఇంటి వద్ద పాముకాటుకు గురికావడంతో కుటుంబ సభ్యులు వెంటనే మడకశిర ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. దీంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి గుణశేఖర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అలాగే కుటుంబ సభ్యులను ఓదార్చి టిడిపి అండగా ఉంటుందని తెలిపారు.

మట్కా జూదరులు అరెస్ట్

సోమందేపల్లి: ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో మట్కా జూదరులపై దాడులు చేసి ముగ్గురిని అరెస్టు చేశారు. వారి నుంచి వెయ్యి రూపాయల నగదు, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్స్ రంగనాయకులు, జగన్ పాల్గొన్నారు.

సిబిఎస్ఈ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

సిబిఎస్ఈలో 'లోటస్' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-హిందూపురం

సిబిఎస్ఈ బోర్డు శుక్రవారం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాల్లో పట్టణ సమీపంలోని లోటస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల ఫౌండర్ నీలకంఠరెడ్డి, డైరెక్టర్ ప్రజీత్ రెడ్డి తెలిపారు. ఎ.నిఖిల్ 500 మార్కులకు గాను 470 సాధించి పట్టణంలో ప్రథమ స్థానం సాధించాడు. అలాగే మహమ్మద్ అనస్ 464, శిరివెన్నల 446, మౌనమి 438, వైష్ణవి 425, తన్మయి 425, చిరాగ్ 412, సుకన్య దాస్ 409 మార్కులు సాధించారన్నారు. దీంతో పాటు 100 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో పాటు ప్రిన్సిపల్ సతీష్‌కుమార్, ఉపాధ్యాయులను వారు అభినందించారు.

వాల్మీకుల జోలికొస్తే సహించం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ధర్మవరం నియోజకవర్గంలో వాల్మీకుల జోలికి వస్తే ఖబడ్దార్ అంటూ ఆ సంఘం నాయకులు హెచ్చరించారు. స్థానిక టిడిపి కార్యాలయం ఆవరణలో శుక్రవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 31వ వార్డు ఐటిడిపి అధ్యక్షుడు వీరయ్య(వాల్మీకి సామాజిక వర్గం)పై కొందరు వైసిపి నాయకులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. సమాజంలో గౌరవంగా బతుకుతున్న వాల్మీకులను రెచ్చగొట్టేవిధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. పద్ధతి మార్చుకోకపోతే ఐక్యంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం నూతన శ్రీనివాసులును కలిసి నియోజకవర్గంలో జరుగుతున్న దాడుల గురించి వివరించారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావతం కాకుండా చూడాలని డీఎస్పీకి వినతిపత్రం అందజేశారు. సమావేశంలో వాల్మీకి సంఘం నాయకులు బోయ రవిచంద్ర, పోతుకుంట లక్ష్మన్న, బొట్టు కిష్ట, పూజా మొబైల్ సాయి, చీమల రామాంజి, చీమల నాగరాజు, జంగం నరసింహులు, టైలర్ గోపాల్, మందల సురేష్, మరుస హరి, పూలకుంట్ల మహేశ్, పాల్గొన్నారు.

శ్రీవారికి గజవాహన సేవ

పెనుకొండ: పట్టణంలో వెలసిన లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారికి గజ వాహన సేవ నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీవారిని పురవీధుల గుండా ఊరేగించారు. వెచ్చం అమర్నాథ్ కుమారులు సుమన్, డాక్టర్ రత్నాకర్, డాక్టర్ పవన్ కుమార్, వారి కుటుంబ సభ్యులు ఉదయం నుంచి అభిషేకాలు, అర్చనలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతపురానికి చెందిన హరిబాబు గౌడ్, భార్య శ్రీదేవి, కుటుంబ సభ్యులు స్వామివారికి గజ వాహనాన్ని బహూకరించగా వారి చేత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయ ధర్మకర్తలు, పాలక మండలి సభ్యులు వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యాడికి నాగరాజు, శ్రీనివాసులు, సుధాకర్ గుప్తా, కన్నాస్వామి, భక్తులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-కొత్తచెరువు

ప్రజల సమస్యలను పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్.శ్రీనివాసులు ధ్వజమెత్తారు. స్థానిక గాంధీనగర్ వీధిలో శుక్రవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని, ఆయా సమస్యలను అధికారుల దష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి సుధాకర్, టిడిపి నాయకులు బోయ రాజు, సురేష్, నాగమణి, పెద్దన్న, చంద్రమోహన్, మైలేపల్లి శివ, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్టానికి'

రొద్దం: మండల పరిధిలోని క్లస్టర్-1లో ఇన్‌ఛార్జి నాగేంద్ర ఆధ్వర్యంలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. రొద్దకంపల్లి గ్రామ నాయకులు నాగరాజు, నారాయణ, నరసింహులు, మల్లికార్జున, ఆర్.మరవవపల్లి గ్రామ నాయకులు ఐటీడీపీ జనరల్ సెక్రటరీ సత్యాశేఖర్, చిన్నయ్య, నారాయణ, సుబ్బు, శ్రీధర్, టీడీపీ కార్యకర్తలు, టీడీపీ కుటుంబ సభ్యులు డోర్ టు డోర్ తిరిగి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరించారు. అలాగే టిడిపి ప్రవేశపెట్టిన 92612 92612 నంబర్‌కు మిస్డ్ కాల్ చేపిస్తూ ప్రజల అభిప్రాయలు సేకరించారు. అనంతరం పంట పొలాల్లో పని చేస్తున్న వారి వద్దకు వెళ్లిగత ప్రభుత్వానికి ఇప్పుడున్న ప్రభుత్వానికి వ్యత్యాసం గురించి వివరించారు.

వీధి కుక్కలను నియంత్రించాలి

కదిరి అర్బన్: పట్టణంలో వీధి కుక్కలను నియంత్రించాలని కోరుతూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ హరిబాబుకి విజ్ఞప్తి చేశారు. రెండు రోజుల క్రితం పట్టణం లోని నిజాంవలి కాలనీలో చిన్న పిల్లవాడైన ఇర్ఫాన్‌ను ఓ కుక్క కురవడం బాధ కలిగించింద న్నారు. పట్టణంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వీధి కుక్కలను నియంత్రిం చాలని కమిషనర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అష్రఫ్, మైనారిటీ పట్టణ అధ్యక్షుడు అమీర్ సాబ్, రూరల్ అధ్యక్షుడు నాగేంద్ర యాదవ్, అధ్యక్షుడు టీఎస్ హైదర్ వలి, షబ్బీర్, నిస్సార్ అహ్మద్‌ఖాన్, కాంగ్రెస్ మీడియా ఇన్‌ఛార్జి షౌకత్ అలీఖాన్, సురేంద్ర, భాస్కర్, పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్ హరిబాబుకు వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు